





కలెక్టరేట్ :పాఠశాలలో కేక్ కట్‌చేసి విద్యార్థులకు తినిపిస్తున్న అతిథులు

## బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

- చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కమతం అంజయ్య
- ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

కలెక్టరేట్, జనవరి 24 : బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని అప్పుడే విజయకేతనం ఎగురవేస్తారని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కమతం అంజయ్య అన్నారు. శుక్రవారం 'జాతీయ బాలికా దినోత్సవాన్ని' పురస్కరించుకొని హెల్పింగ్ హర్ట్స్ వెల్ఫేర్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెద్దూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు విద్యా ప్రాధాన్యంపై వివరించారు. కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ పున్నం చందర్, హెల్పింగ్ హర్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ దాసరి తిరుమల, ఖాజా నిజాముద్దీన్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ పరమేశ్వర్, ప్రధానోపాధ్యాయురాలు చక్రవర్తుల రమాదేవి, గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్, జనగాం రాజమల్లు, లకావత్ ఉమ, నాగుల వీణ, బైరి వాణిశ్రీ, కడార్ల కల్పన, నందాల శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

చందుర్తి, జనవరి24 : చందుర్తి మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఇంగ్లిష్ అక్షరాల్లో గర్ల్స్ ఆకారంలో విద్యార్థులు కూర్చొన్నారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడు జలంధర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనిత, రాజు, రమేశ్, ప్రణవి, లాస్య ఉన్నారు.

గంభీరావుపేట, జనవరి 24 : మండలంలోని నర్మాల గురుకుల సాంఘీక సంక్షేమ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బందితో కలిసి జిల్లా సంక్షేమ శాఖాధికారి లక్ష్మీరాజం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం బాలికా విద్యపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇక్కడ పాఠశాల ప్రిన్సిపాల్ సృజన, సిబ్బంది ఉన్నారు.

వేములవాడ, జనవరి 24: జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలనీలో ప్రాథమిక పాఠశాల లో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం బాలికలతో కేక్ కట్ చేయించి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బాలికలకు సరైన విద్య అందించడం ద్వారానే మహిళల సాధికారత సాధ్యమతుందన్నారు. బాలికల విద్యా ప్రమాణాలు ఎక్కడైతే పెరుగుతాయో ఆయా సమాజాలలో మహిళల హోదా ,గౌరవం పెరుగుతుందన్నారు. బాలికలకు విద్య ,వైద్య ,పోషకాహారం, న్యాయం, సంరక్షణ వంటి కనీస హక్కులు అందడం లేదని, కనీసం వాటి గురించి అవగాహన ఉండటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, బుడంగారి విజయ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, విద్యార్థులు ఉన్నారు.



గంభీరావుపేట : నర్మాల గురుకుల పాఠశాలలో బాలికల దినోత్సవం సందర్భంగా మొక్క నాటుతున్న జిల్లా సంక్షేమ శాఖాధికారి

# అభివృద్ధిని కాంక్షిస్తే దీర్ఘకాలిక గుర్తింపు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, జనవరి 24: ప్రతిపక్షంలో ఉన్న అభివృద్ధిపై దృష్టి పెడితే నాయకులకు దీర్ఘకాలిక గుర్తింపు ఉంటుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి అధ్యక్షతన చివరి సమావేశం జరగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలన్నారు. ప్రతి నిత్యం ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేసిన వారికి ఎప్పటికీ ప్రజల్లో గుర్తింపు ఉంటుందని చెప్పారు. 1995 నుంచి రాజకీయాల్లో ఏ స్థానంలో కూర్చున్న ప్రజా సమస్యలపైనే మాట్లాడడం మరువలేదని చెప్పారు. ప్రజలతో మమేకమై సమస్యల్లో పాలుపంచుకొని ప్రజల మనసు గెలుచుకోవాలని సూచించారు. అనతంరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కౌన్సిలర్లను ఆయన సన్మానించి సత్కరించారు.



వేములవాడ పురపాలక సంఘంలో చైర్‌పర్సన్ మాధవి-రాజు దంపతులను సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ అన్వేశ్

### రూ.110 కోట్ల అభివృద్ధి చేశాం..

- మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి

గడిచిన ఐదేళ్ల పరిపాలనలో 110 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేశామని చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి అన్నారు. వేములవాడ పురపాలక సంఘం పరిధితో పాటు విలీన గ్రామాల్లోనూ ప్రతి వార్డులో 80శాతం సిసి రహదారులు, మురికి కాలువ నిర్మాణం చేపట్టామని శుక్రవారం తెలిపారు. వేములవాడ పట్టణ ప్రజలకు సేవ చేసేందుకు బీసీ మహిళలైనా తనకు చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించిన మాజీ మంత్రి కేటీఆర్, మాజీ శాసనసభ్యులు రమేశ్ బాబుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఐదు సంవత్సరాల కాలంలో సహకరించిన పాలకవర్గానికి మున్సిపల్ అధికారులకు, పట్టణ ప్రజలకు కూడా ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఐదేళ్ల రాజకీయ జీవితానికి సహకరించిన తీరుకు ఆమె భావోద్వేగానికి గురయ్యారు. ఈ సమావేశంలో కమిషనర్ అన్వేశ్, వైస్ చైర్మన్ బింగి మహేశ్, కౌన్సిల్ సభ్యులు, అధికారులు తదితరులున్నారు.

## వేములవాడ మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం

వేములవాడ, జనవరి 24: వేములవాడ మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగుస్తుండగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి సత్కరించారు. పదవీ కాలంలో గొప్పగా ప్రజలకు సేవలు అందించి ప్రజల మనసులను గెలుచుకున్నారని అభినందించారు. అనంతరం చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు రెండు మిద్దెల జయ, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జడల లక్ష్మి, నీలం కల్యాణి, కందుల శ్రీలత, సిరిగిరి రామచందర్, కొండా శ్రీలత, కొండపావని, కుమ్మరి శిరీష, నరాల శేఖర్, గూడూరి లక్ష్మి, ముప్పిడి సునంద, గోలి మహేశ్, కోఆప్షన్ సభ్యురాలు సువర్ణను ఆయన ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, రామతీర్థపు రాజు, నీలం శేఖర్, కొండ కనకయ్య, కుమ్మరి శ్రీనివాస్, మల్లేశం తదితరులున్నారు.



మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, కౌన్సిలర్లను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, నాయకులు

### బాలుడిపై అఘాయిత్యం

వేములవాడ రూరల్, జనవరి 24: నాలుగేండ్ల బాలుడిపై మరో బాలుడు(16) లైంగిక దాడికి పాల్పడిన ఘటన వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపెల్లిలో చోటు చేసుకున్నది. వేములవాడ సీఐ వీర ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపెల్లిలో గల ఒడ్డెరకాలనీ సమీపంలో గురువారం సాయంత్రం ఇంట్లో ఒంటరిగా ఉన్న నాలుగేళ్ల బాలుడిపై ఇంటి పక్కనే ఉండే బాలుడు (16) లైగింక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని సదరు బాలుడి అతడి తండ్రి చెప్పాడు. దీంతో బాలుడి తల్లిదండ్రులు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెల్లడించారు.

### 'రైతు భరోసా'కు దరఖాస్తుల స్వీకరణ

ఇబ్రహీంపట్నం, జనవరి 24: రైతు భరోసాకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి రాజ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1-1-2025 వరకు కొత్తగా పట్టా పాస్‌పుస్తకాలు వచ్చిన రైతులు రైతు భరోసా పథకానికి ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్, పట్టా పాసుపుస్తకం జిరాక్స్ ప్రతులతో పాటు దరఖాస్తు ఫారం రైతు వేదికల్లో ఏఈవోలకు ఈ నెల 30లోగా అందజేయాలన్నారు.

### విద్యార్థులకు అభినందన

జగిత్యాల టౌన్, జనవరి 24: జిల్లా కేంద్రంలోని కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులు అశ్విని, లిఖిత గుంటూరులో ఈనెల 16 నుంచి 23వ తేదీ వరకు జరిగిన ట్రెక్కింగ్ క్యాంపులో పాల్గొన్నారు. కొండవీడు ప్రాంతంలోని కొండవీడు కోట గుట్టలను విద్యార్థినులు అధిరోహణ చేశారు. శిబిరం ముగింపులో భాగంగా సాంస్కృతిక, పీపీటీ పోటీల్లో గెలుపొందిన కెడెట్లకు క్యాంపు కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్‌వీఎస్ సుదర్శన్, గ్రూప్ కమాండర్ బహుమతులు అందజేశారు. శిబిరంలో ద్వితీయ బహుమతి సాధించిన అశ్వినిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరిగెల అశోక్ అభినందించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి రాజు, అధ్యాపకులు డాక్టర్ సాయిమధుకర్, అంకం గోవర్ధన్, గ్రంథపాలకులు సురేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు పెంటయ్య

చందుర్తి, జనవరి 24: చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం రైతు సంక్షేమ సంఘం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు చిలుక పెంటయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదన్నారు. రానున్న రోజుల్లో రైతులతో ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. సమావేశం అనంతరం రైతులకు సేద్యంలో సేంద్రియ పద్ధతులపై సూచనలు చేశారు. ఫిబ్రవరిలో మండల స్థాయి రైతులకు శిక్షణ శిబిరం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఇక్కడ మండల రైతు సంఘం కార్యదర్శి సంటి బాబురావు, కార్యవర్గ సభ్యులు దుద్దిల్ల లచ్చిరెడ్డి. మండల ఉపాధ్యక్షుడు వరికిల బాపురావు, నాయిని నాగరాజు, ఎడ్ల కూషాలు లక్ష్మీరాజం, మర్రి భూమి రాజు, రాజిరెడ్డి నల్మాస్ వెంకట్ రెడ్డి ఉన్నారు.

## హెల్మెట్ ధరించడంపై అవగాహన

ముస్తాబాద్, జనవరి : హెల్మెట్ ధరించి వాహనాలు నడిపిన వారికి ఎస్ఐ గణేశ్ గులాబీ పువ్వు ఇచ్చి స్వాగతం పలికారు. నిత్యం వాహనాలు తనిఖీ చేస్తూ ఫైన్లు వేసే పోలీసులు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వాహన తనిఖీల్లో వినూత్నంగా వాహనదారులకు స్వాగతం పలికారు. హెల్మెట్ ధరించని వాహన చోదకులకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు.



హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతున్న వారికి గులాబీ పూలతో స్వాగతం పలుకుతున్న ఎస్ఐ గణేశ్

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

వేములవాడ రూరల్, జనవరి 24 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ శివారులో వేములవాడ-సిరిసిల్ల రహదారిపై రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. సిరిసిల్ల పట్టణానికి చెందిన విజయ్, స్రవంతికి తీవ్రగాయాలు కాగా 108లో వేములవాడ ఏరియా దవాఖానకు తరలించారు.

### ప్రజలను మభ్యపెట్టేందుకే గ్రామసభలు

మెట్‌పల్లి రూరల్, జనవరి 24: సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పేరుతో ప్రజలను మరోసారి మభ్య పెట్టేందుకే కాంగ్రెస్ ప్ర భుత్వం గ్రామసభలు నిర్వహిస్తున్నదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొ న్నారు. ఆత్మకూర్‌లో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే గ్రామసభల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్య పెడుతున్నదని విమర్శించారు. ఇప్పటికే ప్రజాపాలన పేరిట దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం, మళ్లీ దరఖాస్తులు స్వీకరించడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు దుద్దుల తిరుపతి, కేసిరెడ్డి నవీన్‌రెడ్డి, చౌట్‌పల్లి అంజయ్య, తుమ్మల రాజారెడ్డి, నేరెళ్ల సృజన్, కొడిగంటి లింబాద్రి, కసాడి తిరుపతి పాల్గొన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

ధర్మపురి, జనవరి 24: ధర్మపురి మండలం మగ్గిడి ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో 100 సీట్లు, 7, 8, 9వ తరగతుల్లో మిగిలిన సీట్లలో ప్రవేశానికి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.